సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- తుర్కపల్లి

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఎంపీటీసీ ప్రతిభ రాజేష్ నాయక్ ,ఎంపీటీసీ నిధులు ద్వారా ముల్కలపల్లి మల్లికార్జున్న స్వామి గుడి ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ ఇమ్మడి మల్లప్ప , జేతిరాం తండా సర్పంచ్ లలిత దేవేందర్ నాయక్, గ్రామ కార్యదర్శి నాగరాజు,,గుడి చైర్మన్ సాయి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలు యాదవ్, గ్రామ నాయకులు గణేష్ యాదవ్, ఇల్లేష్ యాదవ్, కుమార్ యాదవ్, రాజు యాదవ్,దయాకర్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 14 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు

గరిష్ఠ 40.8 | కనిష్ఠ 22.8

నవ భారత నిర్మాణంలో...

మణి దీపం అంబేద్కర్



- జనం కోసం జీవించి జనంలోనే నిలిచిపోయాడు
- జీవితంలో అనుక్షణం సమాజానికే అంకితం
- దేశానికి పట్టుగొమ్మలాంటి రాజ్యాంగ శిల్పి
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశానికి దిశా నిర్దేశం
- వైవిధ్య భావనలకు ఏకరూపంగా బాబాసాహెబ్
- గతించి ఆరు దశాబ్దాలు అయిన సజీవంగా ఆ రూపం
- నేటి ప్రతి పోరాటానికి ఆయనే ఊపిరి

జనం కోసం జీవిస్తే.. జనంలోనే నిలిచిపోతావు. స్వేచ్ఛ అనేది బహుమతిగా వచ్చేది కాదు.. అందుకోసం పోరాడి తీరాల్సిందే. దూళికణం స్థాయి నుంచి ప్రధాన నేత వరకు ఎదిగి.. ఒదిగి చరిత్రలో నిలిచిపోయిన నవభారత శిల్పి విశిష్టత చెప్పడానికి ఇవి పరిచయ వాక్యాలు మాత్రమే. అంటరానివాడు అని చీదరించిన సమాజంతోనే అసాధ్యుడు అని అనిపించుకున్నాడు. దాడిత.. పీడిత ప్రజల జీవితాలలో వెలుగులు నింపాడు. అస్పృశ్యతను హతః పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటి వేళ్లతో పెకిలించేందుకు తన జీవితాన్ని ధారపోశాడు. ఏకంగా రాజ్యాంగ నిర్మాతగా ఎదిగాడు. అతనే భీమ్ రావు రాంజీ అంబేద్కర్. బాబాసాహెబ్ గా ప్రసిద్ధి పొందారు. ఓ తత్వవేత్తగా..చరిత్రకారుడుగా.. రచయితగా.. పండితుడిగా.. సంపాదకుడిగా.. విప్లవకారుడుగా ఇలా ఎన్నో పాత్రలను ఏకకాలంలో పోషించారు అంబేద్కర్. ఆయన 132వ జయంతి సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

గతించిన కాలంలో ఎందరో మహనీయులు.. వారి సేవల ఫలితమే నేటి స్వాతంత్ర్య భారతం. ఆ త్యాగధనుల స్మరణ ప్రతి భారతీయుని బాధ్యత. ఆ నవభారత నిర్మాతల్లో మణి దీపం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పట్టుకొమ్మలాంటి లిఖిత రాజ్యాంగంతో ప్రపంచ దేశాల సరసన భారత్‌ను నిలిపిన జాతి నిర్మాత. పీడిత.. తాడిత అణగారిన వర్గాలకు పోరుబాటతో వెలుగు బాట వేసిన ఘనుడు. ఈనాటికీ సువిశాల భారతాన్ని ఏకతాటిపై నిలుపుతోంది ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తి. నవ భారతానికి చుక్కానిగా నిలిచిన అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన సమయం ఇది. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి, బౌద్ధుడు, తత్వవేత్త, చరిత్రకారుడు, రచయిత, సంఘసంస్కర్త, సంపాదకుడు, విప్లవ జ్వాల.. ఇలా ఎన్నో వైవిధ్య భావనలకు ఏకరూపంగా నిలిచిన బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఏమని చెప్పగలం.. ఆయన ఘనతను ఏమని వర్ణించగలం. ఆ మని దీపం వెలుగులకు అప్పుడే 132 సంవత్సరాలు. ఈ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు యావత్ ప్రపంచమే సిద్ధమైంది. 1891 ఏప్రిల్ 14న రాంజీ బీమా భాయ్ దంపతులకు 14వ సంతానంగా ఈ లోకంలో అడుగు పెట్టారు అంబేద్కర్. అది మొదలు ఆ జీవితం సమాజానికే అంకితం అయింది. రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహా మేధావి అయినా , విఖ్యాత భారతరత్నాని మనకు అందించింది. ఇవాళ ఇన్ని కోట్ల మంది గుండె చప్పుడుగా చేసింది. ఆధునిక భారత గతిలో అడుగడుగునా స్మరణకు వస్తూనే ఉంటారు. నిత్య నూతన ప్రవాహం లాంటి సిద్దాంతాలు నేటికీ, ఏనాటికి దిశ నిర్దేశం చేస్తూనే ఉంటాయి. చేసిన ప్రతి పని, నడిపిన ప్రతి రాజకీయం, తీసుకున్న ప్రతి నిర్ణయంలో అచంచలమైన జాతీయవాదమే ఆయన అభిమతం. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ఈ రోజుకి ఏకదాటిపై నిలుపుతున్న స్ఫూర్తి మత్రం అదే. దేహం విడిచి ఆరు దశాబ్దాలు అయితేనే ఆ రూపు అలా సజీవంగా కళ్ళముందు ఉండటానికి, బహుజనుల హృదయాలలో గుడి కట్టి మరి



ఆరాధించడానికి కారణం అదే. ప్రపంచంలో అణచివేతకు గురవుతున్న ప్రజలందరికీ ఆయన దర్శకునిగా నిలిచారు. ఒకటా రెండా రాజ్యాంగం రాసినా, నీటిపారుదల, విద్యుత్ విధానాలు రూపొందించినా నవభారత నిర్మాణమే ధ్యేయంగా సాగారు. భరతమాత అసలు సంకెళ్ల తెంచడానికి విద్య నే సరైన సాధనమని విశ్వసించారు. కులాల అంతరాలపై అలుపెరగని పోరాటంతో మార్గదర్శకంగా నిలిచారు. జాతీయవాదం అంటే స్వతంత్ర సాధనకే పరిమితం కాదని జాతి నిర్మాణం కుల, వర్ణ వ్యవస్థలతో మగ్గిపోయిన సమాజంలో సామాజిక సమానత్వం, సాంస్కృతిక సమైక్యతనే అంతిమ లక్ష్యం కావాలని వెలుగెత్తి చాటారు. ఆ క్రమంలో కఠోర శ్రమ, నిరంతర పఠన వ్యాసంగం, అచంచలమైన దీక్షలే బాబాసాహెబ్ ను ప్రపంచంలో ప్రథమ శ్రేణిలో నిలిపాయి. అహర్నిశలు సామాజిక న్యాయం కోసమే పోరాడిన హక్కుల సేనాని. తన జీవితంలో ఒక్క నిమిషం వృధా చేసిన విశ్రమించిన నేటి భారతం ఎలా ఉండేదో ఊహించడమే కష్టం. నాటి భారతం లో అంటరాని వర్గం, నిరుపేద సమాజం, అట్టడుగు స్థానానికి చెందిన ఓ వ్యక్తి, స్వాతంత్ర్య భారత నిర్మాతల్లో ఒకరిగా అట్టడుగు స్థానానికి చెందిన ఓ వ్యక్తి నిత్య సహస్వాదిగా, విమోచన ఉద్యమాలకు ప్రాణప్రదంగా ఎదగడం సాధ్యమయ్యేది కాదు. అందుకే నూతన ప్రపంచాన్ని నిర్మించాలని ఆరాటపడే వారందరికీ ఎప్పటికీ ఆయన ఓ నాయకుడు, స్ఫూర్తి ప్రదాత. స్వతంత్ర భారతంలో నిమ్న వర్గాల కోసం మరో పోరాటం నిర్మించారు. సమాజం విలువలు ఆగాధంలోకి జారుకోకుండా కాపుకాశారు. అందుకే అంటారు బాబాసాహెబ్ అంబేద్కర్ కార్ల మార్క్స్ లా ప్రపంచానికి పునర్భాష్యం చెప్పిన తత్వవేత్త మాత్రమే కాదు దోపిడి రాజ్యాంగా మారిన సమాజ గతిని మార్చాలని పిలుపునిచ్చిన దార్శనికుడు. నేటి ప్రతి పోరాటానికి ఆయనే ఊపిరి. తన జీవితమే సంఘర్షణలతో సాధించిన విజయం. త్యాగాలతో, పోరాటాలతో, సంస్కరణల వాదంతో, సహస నిర్ణయాలతో నిండిన ఆ ప్రస్థానం సొంతం భారతీయ విలువలకే అంకితం. ఎన్నేళ్లయినా ఈ యుగ కర్త సేవలను భవిష్యత్తు తరాలకు పదిలం చేయాల్సిందే. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో దేశంలోనే ఎత్తైన 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు సిద్ధమైంది.

ఎల్లలు దాటిన కీర్తి....

ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి గుర్తింపు పొందింది. నిర్వహించే అతిపెద్ద జయంతి వేడుకలు అంబేద్కర్ వే లండన్ మ్యూజియంలో కార్ల మార్క్స్ పక్కన ఉంచిన ఏకైక భారతీయ విగ్రహం అంబేద్కర్‌ది నేడు ఐక్యరాజ్యసమితిలో జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తారు. గత 124వ జయంతి సందర్భంగా గూగుల్ డుడులును ప్రచురించింది. 2020లో మొదటి సారీ ఆన్లైన్లో జయంతి వేడుకలు నిర్వహించారు.నేడు బ్రిటిష్ కొలంబియాలో ప్రభుత్వం సమానత్వ దినోత్సవం గా పాటిస్తోంది. నేడు భారతదేశ వ్యాప్తంగా సెలవుదినంగా పరిగణించబడింది.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

- సీసీ రోడ్లు పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా గ్రామపంచాయతీలో అనేక కష్టనష్టాల కోర్చి పనిచేస్తున్న కార్మికులకు ఏడు, ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని, సర్పంచులు చేసే కాంట్రాక్టు పనుల్లో కార్మికులతో పనిచేయించడాన్ని ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, సీసీ రోడ్లు పనులలో కార్మికుల వినియోగాన్ని ఆపాలని జిల్లా ప్రత్యేక అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, జిల్లా పంచాయతీ అధికారికి ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చే వేతనమే తక్కువ అవి కూడా సకాలంలో రాకపోవడంతో కార్మికులు అర్ధ ఆకలితో గడపాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. జీవో నెంబర్ 51 ప్రకారం పంచాయతీకి ఏ నిధులు వచ్చినా కార్మికుల వేతనాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్న సర్పంచులు, కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పని భారంతో సతమతమవుతూ ఒకపక్క వేతనాలు పెరగక, ఉన్న వేతనాలు సకాలంలో రాక నిత్యం ఆందోళన చెందుతున్న కార్మికులను సర్పంచులు, సీసీ రోడ్డు పనులకు, కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తున్నారని ఆవేదన చెందారు. ఇదేమి న్యాయమని ప్రశ్నిస్తే పనిచేస్తే పంచాయతీలో ఉండు లేకపోతే నిన్ను తీసేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. వేధింపులను అరికట్టాల్సిన పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, ఎంపీడీవోలు నిస్సయిలుగా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పెండింగ్ వేతనాలు వెంటనే ఇప్పించి పంచాయతీతో సంబంధంలేని పనులను కార్మికులతో చేయించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని లేని ఎడల కార్మికులు ఆందోళనలకు వెళ్తారని హెచ్చరించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు జిల్లా నుంచి 24 బస్సులు

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్



నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో నిర్మించిన 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి 24 బస్సులలో ప్రజలు బయలుదేరి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తెలిపారు.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా నుంచి హాజరయ్యే ప్రజల తరలింపు కోసం చేస్తున్న ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ గురువారం వేబెక్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు.శుక్రవారం ఉదయం జిల్లాలోని హుజూర్నగర్ ,కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల నుండి ఒక్కొక్క నియోజకవర్గము నుండి 6 బస్ ల చొప్పున,. మండల కేంద్రం నుంచి ఉదయం 7 గంటలకు బస్సులు బయలుదేరి హైదరాబాద్ చేరుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చే వరకు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి బస్సులో డ్రైవర్లను, ఒక లైజనింగ్ అధికారిని, పోలీస్ అధికారిని, విఆర్ఎ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో తహసిల్దార్ బ్రేక్ ఫాస్ట్ తో పాటు, బస్సులో వాటర్ బాటిల్స్, ఫ్రూట్స్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో 50 మంది వరకు ప్రజలు ఉంటారని, మొత్తం సూర్యాపేట జిల్లా నుండి 1200 మందిని తరలించడం జరుగుతుందని, వారందరికి ఎంట్రి పాసులు లైజనింగ్ అధికారి అందించాలని తెలిపారు.అంబేద్కర్ విగ్రహఆవిష్కరణకార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు లంచ్, డిన్నర్ లో నాణ్యమైన భోజన సదుపాయం చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీ గూడెం లో గల జయ గార్డెన్స్ నందు కల్పించడం జరుగుతుందని, దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు తరలింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, జెడ్పీ సిఈఓ. సురేష్, డిఆర్‌డిఓ కిరణ్ కుమార్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నవతెలంగాణ-హాలియా



రైతు సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. గురువారం మదారి గూడెం, పేరూరు వీర్లగడ్డ తండాలలో ఐకేపీ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కార్యక్రమం జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్యం రంజిత్ యాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రావుల చిన్న బిక్షం యాదవ్, మదారి గూడెం గ్రామ సర్పంచ్ కుందారపు సైదులు, వీర్ల గడ్డ తండా సర్పంచ్ సంధ్యా రాము, హాలియా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస గౌడ్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ మనది పురుషోత్తం యాదవ్, మండల ఉపాధ్యక్షుడు చల్లా మట్టా రెడ్డి, మండల కో ఆప్షన్ షేక్ మున్న, కౌన్సిలర్ల జిల్లా పోరం అధ్యక్షులు వజ్ర వెంకటరెడ్డి, మూడో వార్డ్ కౌన్సిలర్ అన్నే పాక శ్రీను,అల్లి పెద్ది రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మ తల్లిని దర్శించుకున్న కలెక్టర్

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి



మే నెలలో జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం పోచంపల్లి మండల పరిధిలో పిలాయిపల్లి గ్రామం లో ఎరుకల నాంచారమ్మ దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూజాతర ఏర్పాట్లు పరిశీలనతో పాటు వాల్ పోస్టులు ఆవిష్కరించి అనంతరం మే ఒకటి రెండు తేదీల్లో ఎరుకల నాంచారమ్మ నూతన దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన బ్రహ్మోత్సవాలు. మే నెల 4.. 5 తేదీల్లో ఎరకరా నాంచారమ్మ జాతర రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లలో భాగంగా టాయిలెట్లు, కరెంట్, రోడ్డుకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములన్న తాసిల్దార్ మీరాబాయి గ్రామ సర్పంచ్ అందెల హరీష్ ఉప సర్పంచ్ వందల సతీష్ ఎంపీటీసీ బంధారపు సుమలత లక్ష్మణ్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ ఉపాధ్యక్షులు కేసారం నాగులు సలహాదారుడు కేసారం మల్లేష్ యువజన విభాగం కన్వీనర్ విశ్వనాథ్ గ్రామ శాఖ నాయకులు పుతాటి మహేష్ భాస్కర్ పుతాటి యాదగిరి డి రాజు తదితరులు పాల్గొన్నారు

18న చౌటుప్పల్‌లో వంద పడకల ఆసుపత్రికి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను వంద పడకల ఏరియా ఆసుపత్రిగా చేయడం కోసం ఈ నెల 18న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతులమీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ ప్రభుత్వ ఏరియా హాస్పటల్‌ను ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా వంద పడకల ఆసుపత్రి పనుల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో, గ్రంథాలయ ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ అలివేలు, డాక్టర్ పాండురంగం, నాయకులు సుర్కంటి నవీన్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, ఎమ్‌డి.ఖలీల్, పస్తం గంగరాములు, కట్కూరి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.



యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి

- ఎంపీపీ కవితా రాములు గౌడ్

నవతెలంగాణ -తుంగతుర్తి

యాదవుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతరం కృషి చేస్తుందని ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్యలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు.యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసినందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.యాదవులు గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్ గౌడ్, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబర్ సూరయ్య,యాదవ జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల నాగమల్లు యాదవ్, మండల అధ్యక్షులు వీరబోయిన రాములు యాదవ్, తుంగతుర్తి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొమ్ము లింగయ్య యాదవ్ . గంగరాజు .ఉప్పుల లింగయ్య. రమేష్ .నాగయ్య శ్రీశైలం లింగమల్లు మహేష్. మల్లయ్య వెంకన్న నాగయ్య సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ నేమూరుగొమ్ముల స్నేహలత హాజరై మాట్లాడారు. వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రజలు పనికి ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4గంటలకు పనికి వెళ్ళాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు జ్వరం, శరీర ఉష్ణోగ్రత 102 డిగ్రీలు, తలనొప్పి, చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, రక్త పోటు, బిపి తగ్గుట, తికమక పడుట, మూర్ఛ, కడుపులో తిప్పడం,నాలుక పిడచకట్టడం, నీళ్ళ విరేచనాలు మొదలగు లక్షణాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాతవాహన రావు, సి హెచ్ ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, సెక్రెటరీ యాకూబ్ రెడ్డి, మాధవి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతోష్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

జిల్లా ఐవిఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక అయినా సారాబు సంతోష్‌ని మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పట్టణ నాయకులు బీజని మధు కుమార్ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, చీటిమల్లీ సిద్దులు, మహమ్మద్, అంజాద్ ,మహమ్మద్ జలీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్, నిమ్మ మార్కెట్‌లలో నకిరేకల్ కేతేపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని మంగళపల్లి, తాటికల్, చందంపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి నేరుగా తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నకరేకల్, కేతపల్లి పిఏసిఎస్ చైర్మెన్లు పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, బోళ్ల వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మాదా ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం ప్రభాకర్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను, అనవసర విమర్శలను మానుకోవాలని బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరులో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుని కల్యాణ లక్ష్మి విషయం ప్రస్తావించగా తొందరలోనే కల్యాణ లక్ష్మి కూడా అందుతుందన్నారు. ఆ విషయం అడగాల్సిన సందర్భం ఇది కాదు అని సమాధానం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై కొందరు వ్యక్తులు వేరే కోణంలో భూతద్దంలో చూపిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు.కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో,ఎమ్మెల్యే సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నరని రాజకీయంగా భవనం చేయ చూస్తున్నారని ఆరోపించారు. నిరంతరం ప్రజలలో జీవిస్తున్న ఒక మంచి నాయకురాలిపై ఆరోపణ చేయడం అనవసర విషయాలను వారిపై రుద్దడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు.

కూలీలకు దూరం తగ్గించి రవాణా చార్జీలు చెల్లించాలి

వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్

నవతెలంగాణ-దేవరకొండ



ఉపాధి హామీ కూలీలకు ఐదు కిలోమీటర్ల దూరం నుండి మూడు కిలోమీటర్ల వరకు తగ్గించి, వారికి రవాణా చార్జీలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. గురువారం అజ్మాపురం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశం పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉండడం వలన పని ప్రదేశాల్లో ఎక్కువ దూరం ఉండడం వలన ఉపాధి కూలీలు కాలినడక వలన ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చట్టంలో ఐదు కిలోమీటర్ల దూరం ఉంటేనే రవాణా చార్జీలు చెల్లించాలని నిబంధనలను తొలగించి, మూడు కిలోమీటర్ల దూరం తగ్గించి రవాణా చార్జీలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎండాకాలంలో తేలికపాటి పనులు కల్పించాలని, షే స్లిప్పులు, టెంటు, పారా, తట్ట ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఇరుగద్దిండ్ల గోవర్ధన్, చిన్న రామన్ జూలు, కాశయ్య వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో సీఎం కేసీఆర్‌తో రహీంఖాన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండీ. రహీం ఖాన్ పాల్గొన్నారు. రహీం ఖాన్‌కీ ఖర్జూర పండ్లు తినిపించి అభినందనలు తెలిపారు.



పెన్షనర్ల మహాసభలను జయప్రదంచేయండి

నవతెలంగాణ-నల్లగొండ


ఈనెల 15, 16 తేదీలలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఆల్ ఫంక్షన్ హాల్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నూకల జగదీశ్ చంద్ర, పందిరి శ్యామ్ సుందర్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. సభలకు విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా శాసనమండలిసభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

ఒంటి పూట... కని పెట్టు ఓ కంట..!

● వేసవిలో పిల్లలపై జాగ్రత్తలు అవసరం

నవతెలంగాణ-నల్లగొండ

వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఏటా మార్చి 15 నుంచి పాఠశాలలకు ఒంటిపూట తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 24 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. ఇప్పటికే పదో తరగతి పరీక్షలు పూర్తవగా ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ నెల 25 నుంచి వేసవి సెలవులు ప్రకటించనున్నారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట తరగతులు కొనసాగిస్తున్నారు. ఆ తరువాత విద్యార్థులు ఇండ్లకు వెళ్లిపోతున్నారు. అప్పటి నుంచే తల్లిదండ్రులకు సమస్యలు ఎదురవుతున్నాయి. మధ్యాహ్నం వేళ ఎండలోనే పిల్లలు ఆటలాడేందుకు బయటకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు ఎంత వారించినా ఇంటి పట్టున ఉండేందుకు సుముఖత చూపరు. ఇంట్లో చెప్పకుండానే స్నేహితులతో కలిసి సరదా కోసం బయటకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతుంటారు. ఒక్కోసారి ఆనందం వెంటే విషాదం పొంచి ఉంటుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాల్సిన అవసరం ఉంది. గతంలో చాలా సందర్భాల్లో చెరువులు, కుంటలు, బావుల్లో ఈతకు వెళ్లిన విద్యార్థులు మృత్యువాత పడిన ఘటనలున్నాయి. ఒంటిపూట బడులనేవి పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన వెసులుబాటని తల్లిదండ్రులు గ్రహించి అప్రమత్తంగా ఉండాలి. ఒంటిపూట తరగతులు ముగియగానే మధ్యాహ్నం సమయంలో పిల్లలను సాధ్యమైనంత వరకు బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సమయంలో వీలును బట్టి తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు పిల్లలతో గడిపేందుకు అధిక సమయం కేటాయించాలి. ఇంటి వద్ద ఉన్న సమయంలో విద్యార్థులు ఇంటి పని చేయడంలో సహకరిస్తూ ప్రోత్సహిస్తే ఉత్సాహంగా ఇంట్లోనే ఉండేందుకు ఆసక్తి చూపుతారు.



ఈతపై పిల్లల ఆసక్తి....

వేసవిలో పిల్లలు సరదాగా ఈతకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, బావుల్లో ఈత కొడుతుంటారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందనే విషయం గ్రహించాలి. ఈత నేర్చుకునేందుకు చిన్నారులు చెరువులు, కుంటలు, బావుల్లో లోతును పట్టించుకోకుండా వాటిలో దిగుతుంటారు. తీరా దిగాక లోతు అధికంగా ఉండటం, అందులో మట్టి పేరుకుపోయి ఉండటం, తదితర కారణాల వల్ల చిన్నారులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే పిల్లలకు ఈత నేర్పించడం మంచిది.

పుస్తక పఠనంతో విజ్ఞానం...

విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి రాగానే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పుస్తక పఠనం అలవాటు చేస్తే ప్రమాదాలను నివారించడంతో పాటు వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉంటుంది. జాతీయ నాయకుల స్ఫూర్తి గాథలు, నీతి కథలు చదివేలా ప్రోత్సహించాలి. చరవాణి వినియోగంపై ఎక్కువ ఆసక్తి చూపకుండా శ్రద్ధ తీసుకోవాలి. పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటే పిల్లలు బయటకు వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశం ఉండదు. అవసరమైతే కొద్ది సేపు నీడ పట్టున ఆడుకునే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూసుకోవాలి. చదరంగం, క్యారమ్స్, తదితర ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, బావుల్లో పెద్దవాళ్ల తోడు లేకుండా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై మోజుతో ఇంట్లో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పకుండా రోడ్లపైకి వెళ్తే ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. పాఠశాల నుంచి రాగానే కొందరు పిల్లలు సమయం దొరికిందని ఎండలో ఆటలాడుతుంటారు. దీంతో వడదెబ్బకు గురై ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.

నీరు అధికంగా తాగాలి...

కొండలరావు (డీఎంహెచ్ఓ)



వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రతి ఒక్కరు అధికంగా నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది. పిల్లలు మధ్యాహ్నం పూట ఎట్టిపరిస్థితుల్లో బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలి. ఎండల తీవ్రత అధికమైనప్పుడు పిల్లలు ఆహారం తీసుకోవడానికి ఆసక్తి చూపరు. అందుకే పిల్లలకు పళ్ల రసాలు అందుబాటులో ఉంచడంతో పాటు నీరు ఎక్కువగా తాగేలా ప్రోత్సహిస్తే అనారోగ్యం బారినపడే అవకాశం ఉండదు.

పోరాటంలో ఏఐకేఎస్ పాత్ర చారిత్రాత్మకం



నకిరేకల్

నవతెలంగాణ-నకిరేకల్

రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ ది చారిత్రాత్మకమైన పోరాటమని అఖిలభారత కిసాన్ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎన్ఆర్ భవనంలో ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్రానికి పూర్వం 1936 లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ వీరోచితంగా పోరాడిందని, నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. అనేకరకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు వెంకట రంగారెడ్డి, రైతు సంఘం, గీత సంఘం రాష్ట్ర నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్, యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాష్ రావు, రైతు సంఘం జిల్లా నాయకురాలు గింజల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు గురుజ, స్వరూప, ప్రజా సంఘాల నాయకులు లక్ష్మీ నరసయ్య, ఇందిరా, నాగమణి, శశికళ, జయమ్మ, నాగయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సంగ్ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో ఏఐకేఎస్ జెండా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం ఎగరవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు సిహెచ్.రామకృష్ణ, చిన్న ముత్తయ్య,



నాంపల్లి

వీ.గోవర్ధన్, వీ.లింగయ్య, యాదమ్మ, వెంకమ్మ, బుచ్చమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, వెంకటయ్య, సైదమ్మ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని ఇందుగుల గ్రామంలో ఆల్ ఇండియా కిసాన్ సంగ్ ఆవిర్భావ



మాడుగులపల్లి

దినోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ముందుగా సీనియర్ రైతు సంఘం నాయకులు మద్దికుంట్ల దామోదర్‌రెడ్డి రైతు సంఘం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి, కుంచం వెంకన్నసర్పంచ్ ఎర్ర కన్నయ్య, పుల్లెంల శ్రీకర్, చిట్టి శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశం, రాంబాబు, రవీందర్ రెడ్డి, సలింద్ర తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడండి

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసి యేషన్) చేసినట్లయితే ప్రాణాలను కాపాడవచ్చునని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా వచ్చిన కరోనా తరువాతనే ఈ కార్డియాక్‌లు ఎక్కువ అయ్యాయని తెలిపారు. ఆహారపు అలవాట్లు మారి నేటి సమాజంలో ఎక్కువగా షుగర్, బీపీలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వెల్లడించారు. ఈ సీపీఆర్ శిక్షణకు డాక్టర్లు, అధికారులు, పోలీసులకే, కాకుండా ఆర్ఎంపీ డాక్టర్లకు, యువజన సంఘాల సభ్యులకు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక వ్యక్తికి ఆకస్మిక గుండెపోటు సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స లేదా అంబులెన్స్ వచ్చేలోపు సీపీఆర్ చేస్తూ ఆక్సిజన్ అందిస్తే ఒక ప్రాణాన్ని, అదేవిధంగా ఒక కుటుంబాన్ని కాపాడిన వారమవుతామన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవడానికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇక్కడ వైద్యారోగ్య శాఖ, డీఆర్‌డీఓ, మెప్మా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా, విద్యా శాఖలకు చెందిన కొంతమందికి శిక్షణను ఇచ్చి, వారి చేత మరికొంత మందికి శిక్షణ పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఆర్‌పై డీఐఓ జమిలుద్దీన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, శాఖల వారీగా బృందాలకు సిపిఆర్ చేసే విధానాన్ని డెమో ద్వారా చేసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-దామరచర్ల

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే ఎన్. భాస్కర్‌రావు చెప్పారు. మండల పరిధిలోని దిలావర్ పుర్, కేజేఆర్ కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దత్తు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డీ.నారాయణరెడ్డి, అంగోతు హతిరాం, విరానాయక్, ఏపీఎం దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లగొండ ఆర్డీవో జయచంద్రరెడ్డి అధ్యక్షతన జరిగిన సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 15న తిప్పర్తి, 16న కనగల్ మండలంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదే రోజు ఉదయం 11 గంటలకు నల్లగొండ ఎమ్మార్వో ఆఫీస్‌లో బట్టల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 20న మదీనా మసీదు నందు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, డీఎస్పీ నరసింహారెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, తాసిల్దార్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తే చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల యజమానులు పాఠశాల విద్యార్థులను ఫీజు చెల్లించలేదని వార్షిక పరీక్షలకు అనుమతించకపోయిన లేదా పాఠశాల హాజరుకు అనుమతించకపోయిన ప్రయివేట్ పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి గురువారం ప్రకటనలో హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు అధికంగా చేసినట్లయితే పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● మహిళా కూలీల జిల్లా కన్వీనర్ సరోజ

నవతెలంగాణ-నల్లగొండరూరల్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ మండలం జీ చెన్నారంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. గత సంవత్సరంలో చేసిన కూలీల బిల్లులు నేటికి రాలేదని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మంచినీరు, మెడికల్ కిట్లు , పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత చాలా ఉన్నందున వడదెబ్బలు తగిలి మరణాలు జరిగే ప్రమాదం ఉందని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధోని



పాములలో చెరువులో పడి మరణించిన ఇద్దరు మహిళలకు 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కట్ట అంజయ్య, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పునూతల పూలమ్మ, ఎంకమ్మ, వెంకటయ్య, మల్లయ్య త్రిపురంబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో పర్టిలైజర్ల డీలర్ల సమస్యలను పరిష్కరించండి

● మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసిన

ఆగ్రో రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆగ్రో, పర్టిలైజర్ల డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గంగుల కమలాకర్‌ను ఆగ్రో ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్రప్రసాద్ కోరారు. గురువారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా ఆయన కలిసి అగ్రో, ఫర్టిలైజర్స్ డీలర్ల సమస్యలను మంత్రికి వివరించారు. ఆగ్రో, పర్టిలైజర్ల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్ సాలకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.



16న ఉచిత మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-నల్లగొండ

నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఈనెల 16 న ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం, సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవీఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ.నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2, 3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు, డాక్టర్ రాసిన స్లిప్పులు, పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారని, పూర్తి వివరాలకు 9490098311 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.



గ్రామాలభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామాల అభివృద్ధే లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్, పద్మశాలి భవన నిర్మాణ పనులకు, రూ. 5 లక్షలతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో నార్కట్‌పల్లి మండలం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ పరమేష్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన, పూర్తి అయిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ స్రవంతి, ఎంపీటీసీలు ముత్తయ్య, దుబ్బాక పావని, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'విగ్రహ ఏర్పాటుతో జీవితాలు బాగుపడతాయా'



నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేయడానికే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేస్తున్నట్లు టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. గురువారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేయడానికి వారి ఓట్ల కోసం మరోసారి మసిపూసి మారెడుకాయ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60 లక్షల మంది దళితులకు ఏదో చేస్తున్నట్లు చూపించడానికి ఈ కార్యక్రమం తప్ప దళితులకు ఒరిగేదేమీ లేదన్నారు. కేసీఆర్‌కు దళితులపై ప్రేమ ఉంటే ఇచ్చిన హామీలు దళిత కుటుంబాలకు ఎందుకు చేరడం లేదని ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను ఎందుకు నిర్వీర్యం చేశారో చెప్పాలన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను నెరవేరిస్తేనే వారు నమ్మే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు ఎండీ.యూసుఫ్, రాజశేఖర్‌గౌడ్, విక్రమ్, వంటెపాక సతీష్, మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ అమలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏడాది కాలంగా డిమాండ్ చేస్తూ వస్తున్నా విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీని ప్రభుత్వం తక్షణం అమలు పరిచి ఈ నెల 17 నుంచి తలపెట్టిన సమ్మెను ప్రభుత్వం నిరోధించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం విలేకర్లుతో ఆయన మాట్లాడారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాల్సి ఉన్నప్పటికిని చేయకపోవడంతో ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారని చెప్పారు. ఈనెల17 నుంచి విద్యుత్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విరమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమ్మెకు బంజారా ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



మర్రిగూడ

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి పాఠశాల ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ సంఘ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక అంశాలలో పోరాటాలు ఎంచుకొని వాటి ద్వారా సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి వ్యతిరేకంగా క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తున్న సంఘం యూటీఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు పరమేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారి బీ. యాదయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే.బిక్షమయ్య, యూటీఎఫ్ సీనియర్ నాయకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే. జనార్ధన్, జిల్లా ప్రతినిధి డి.సుందరయ్య, టీ.మంజుశ్రీ, వి. సుధారాణి, కే. శ్రీనయ్య, ఎస్‌కే. సులేమాన్, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ : టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ఉద్యమ పతాకాన్ని సీనియర్ నాయకులు సిహెచ్.రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం పలువురు ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, నకిరేకల్ మండలశాఖ అధ్యక్షులు టీ.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, శాలిగౌరారం అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.రఫీ, ఎ.శంకర్, నాయకులు ఆర్.రాకేష్ కుమార్, పీ.తిరుమలయ్య, జీ.భద్రయ్య, చక్రపాణి, రవికుమార్, ఉపేందర్ రెడ్డి, జయసాగర్ పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని నాంపల్లి మండల



నాంపల్లి

కేంద్రంలో ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండమీది కృష్ణవేణి, ప్రధాన



నకిరేకల్

కార్యదర్శి జంపాల అనిల్‌కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, యూటీఎఫ్ కార్యకర్తలు జ్ఞానేశ్వరి, శ్రీనివాస్, రాజు, విజయభాస్కర్, నరేష్, రఘుపతి, చంద్రమౌళి, రఘువర్ధన్, వెంకటేశ్వర్లు, రాజు తదతరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ



పట్టణంలోని 25 వార్డులో జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి సూచించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లోని గంద వారికి గూడెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎప్పుటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని అన్ని పనులు త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తను మున్సిపాలిటీ వాహనాలకు అంది ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి శ్రీనివాస్, ఈఈ రాములు, డీఈ అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏసిపి నాగిరెడ్డి, ఏఈ దిలీప్, ప్రవీణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ముహార్త తదితరులు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో గురువారం వాసవి సూర్యాపేట డిస్టిక్ 104 ఏ గవర్నర్ వంగవీటి గురుమూర్తి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాటసారుల దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం వేసవిలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి భూపేష్, సూర్య, వెంకయ్య, ముక్క పృధ్వి కుమార్, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు కాసం సుభాషిని, కార్యదర్శి లక్ష్మి, ట్రెజరర్ సోమిశెట్టి స్రవంతి, తమ్మన సుజాత, ఆరేటి లక్ష్మి, ఊరే వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతల సహకారంతో ఈ సందర్భంగా 300 మందికి ఉపాధి పులిహోర దద్దోజనం పంపిణీ చేశారు.

సైబర్ నేరాలు, షీ టీమ్స్ పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ -తిరుమలగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో గురువారం షీ టీమ్స్ ఇన్‌చార్జి సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యం లో షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై శివకుమార్ సూర్యాపేట షీ టీం ఏ ఎస్ ఐ పాండు నాయక్ , షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్ , యాల్లారెడ్డి కానిస్టేబుల్ శివరాం మహిళా కానిస్టబుల్ సాయి జ్యోతి , పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ హేమచంద్రపిళ్లై, కానిస్టేబుల్ రవీందర్ సైదులు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున,కృష్ణ , గురులింగం పాల్గొన్నారు.

ఫూలే,అంబేద్కర్‌ల స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ యాత్ర

•కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట



మహనీయులు జ్యోతిబాఫూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో మనువాదాన్ని మట్టు పెడదాం- రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈ నెల 16 నుండి 19 వరకు జిల్లా వ్యాప్తంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్రలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంవిఎన్ భవనంలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్నే ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నాడన్నారు. రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న మోడీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా పాలన చేస్తూ రిజర్వేషన్లను తొలగించాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా జరుగు ఈ యాత్రలో అన్ని సామాజిక, ప్రజా సంఘాలు మద్దతుతెలిపి యాత్ర విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా నాయకులు ఒగ్గు సైదులు, బొజ్జ శ్రీను పోలేపాక శ్రీనివాస్ యాతాకుల వెంకన్న, నరసయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

•రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు

నవ తెలంగాణ-సూర్యాపేట



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడేది టీఎస్‌యూటీఎఫ్ అని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ .రాములు అన్నారు. ఆ సంఘం10 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సంఘ కార్యాలయం వద్ద జెండా విష్కరణ చేసి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపట్ల నిరంతరం పోరాడే సంఘం టి.యస్.యు.టి.ఎఫ్ అని అన్నారు.ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక పోరాటాలు చేసిందన్నారు. పదోన్నతులు, బదిలీలు నిర్వహించి విద్యా రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలల్లో ,కస్తూర్బా పాఠశాల ల్లో పని ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు.నూతన పెన్షన్ విధానాన్ని ,నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య,ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్,కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె. యాకయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.కె.నయ్యద్,వీరారెడ్డి ,ఎం.వెంకన్న,బి.పాపిరెడ్డి ,వి.రమేశ్,బి.ఆడమ్,ఆడిట్ కమిటీ సభ్యులు పల్లె.అనిల్ కుమార్,చిలక. రమేష్, విఓటిటి కన్వీనర్ డి.లాలు,మహిళా కమిటీ కన్వీనర్ జె.క్రాంతి ప్రభ,సోషల్ మీడియా కన్వీనర్ డి. శ్రీని వాస్ చారీ,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.ఆనంద్, అకడమిక్ సెల్ కన్వీనర్ ఆర్.శ్రీను మండలాల బాధ్యులు డి.బాలాజీ,బండ్ల.రమేష్,పి.కరుణాకర్ రెడ్డి, ఎస్.సై దా, యరగాని లింగయ్య పాల్గొన్నారు.



తెలంగాణతో ముస్లింల స్థితిగతులు మారాయి

•ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుతో ముస్లింల స్థితిగతులు మార్చామని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డులో గల మదీనా మసీదులో రంజాన్ సందర్భంగా ప్రభుత్వం నుండి సరఫరా కాబడిన రంజాన్ తోఫా(దుస్తులు)ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పండుగల్లో ప్రభుత్వ భాగస్వామ్యంతో పండుగల ప్రాధాన్యతను పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాదారెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరావు, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, కౌన్సిలర్లు షఫీ, వేంపటి.మధుసూదన్, తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నయీమ్, అబ్బు, మొషిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-చిలుకూరు

తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన వల్లభ దాస్ రామారావు(38) ప్రతిరోజు కల్లుగీయడం కొనసాగిస్తున్నాడు. అదే మాదిరిగా గురువారం ఉదయం 7 గంటల సమయంలో తాటి చెట్టు పై నుండి అకస్మాత్తుగా కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తోటి గీత కార్మికులు గమనించి దగ్గరకు చేరుకునేసరికి కొన ఊపిరితో ఉన్న రామారావును వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పోస్ట్ మాస్టర్‌పై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అన్నారం(ఎన్) పోస్టు మాస్టర్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌పై ఉన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి పోస్ట్ ఆఫీస్ పరిధిలోని గ్రామాల్లో గల వృద్దులు, వితంతువులు, వికలాంగుల వద్ద వివరణ తీసుకొని తప్పు చేసినట్టు తేలితే కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూర్చాలని పేర్కొన్నారు.

అక్రమ వ్యాపారాలకు అడ్డాగా హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్

హుజూర్ నగర్ నియోజకవర్గం అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మద్యం, ఇసుక, గుట్కా, మట్టి, రేషన్ బియ్యం దందా, గంజాయి, భూ మాఫియా దందాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నాడు ఎమ్మెల్యేగా ఉత్తంకుమార్‌రెడ్డి పని చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే సైదిరెడ్డి తాను ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం కమీషన్లకు కక్కుర్తి పడుతున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, మాజీ పీసీసీ సభ్యులు సాముల శివారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. నిజామొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 16వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని అన్నారు. గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని ఆధ్వర్యంలో ఈ నెల 16న జరగబోయే బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఆత్మీయ సమ్మేళనానికి పట్టణంలోని ఉన్న ప్రతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులను పట్టణ విద్యార్థి విభాగం తరుపున ఆహ్వానించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్, బీఆర్ఎస్వీ పట్టణ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అఖిల్, ఉపాధ్యక్షులు ఆసిఫ్, వంశీ, జాయింట్ సెక్రటరీ తరుణ్‌రెడ్డి, సెక్రటరీలు సతీష్, క్రాంతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, దుర్గా మహేశ్వర దేవాలయానికి అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి లచ్చిరెడ్డి రాములమ్మ, వంగాల కోటిరెడ్డి శకుంతలమ్మ జ్ఞాపకార్థం బైరెడ్డి నాగార్జునరెడ్డి, విజయమ్మ దంపతులు రూ.50,116 విరాళంగా దుపహాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి నాగార్జునరెడ్డి జయమ్మ మాట్లాడారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయానికి ప్రతి ఒక్కరు సహకారం అందించి, దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, మల్లెపల్లి రామయ్య, ఆర్తి కేశవులు, బిట్టు కోటయ్య, ఆర్తి శ్రీనివాస్, మసనం మధుసూదన్, ముదిగొండ వీరయ్య దూపాడు భక్తమండలి అధ్యక్షురాలు కీత సరోజనమ్మ ప్రధాన కార్యదర్శి మల్లెపల్లి లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేట



మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజలు సుఖంగా ప్రయాణం చేయుటకు సదుపాయం కల్పిస్తున్నదని కానీ మండల ప్రజలు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలైన ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ఉపాధి హామీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార పరపతి సంఘం, వెలుగు కార్యాలయం తో పాటు బ్యాంకుకు రావడానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరుఎస్ గ్రామానికి చెందిన యువకులు పందిరి మాధవరెడ్డి, అబ్బగాని మధు, పందిరి రాంగోపాల్ రెడ్డి, జలగం సుమంత్, చిత్తలూరి మహేష్, రాచమల్ల మల్లేష్, గిలకత్తుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి రామచంద్రమ్మ మృతి

•నివాళులు అర్పించిన ప్రముఖులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధుడైన స్వర్గీయ పెద్ద మట్టారెడ్డి భార్య బైరెడ్డి రామచంద్రమ్మ గురువారం మృతి చెంచారు. ఆమె మృతదేహానికి గురువారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా హాజరై పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు, రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, టీపీసీసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తూముల భూజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, తుముల ఇంద్రసేనారావు, పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, సామ సురేందర్‌రెడ్డి, సిట్టేపు నారాయణరెడ్డి, మట్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జానీమియా, ఉప సర్పంచ్ మామిడి మైసయ్య కాంగ్రెస్ నాయకులు మల్సూర్, మామిడి సైదులు, బోడ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి ఆశయాలు సాధించాలి

•పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

జాజిరెడ్డి ఆశయాలు సాధించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్రావు అన్నారు. గురువారం పట్టణంలోని కేఆర్ఆర్ ఇంటర్ కళాశాలలో ప్రగతిశీల విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి 51 వ వర్ధంతి సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో అరాచకాలకు ఎదురునిలిచి, పేద విద్యార్థుల పక్షాన నిలుస్తూ భగత్ సింగ్ వారసుడిగా, చేగువేరా స్ఫూర్తితో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శశి, సంతు, శ్రీను, గౌతమ్, నందు మహేష్, శ్రీకాంత్, సిద్దార్థ, రాజు తదితరులు పాల్గొన్నారు.



పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

•ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి బిక్షం

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి బిక్షం అన్నారు.గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశానుసారం సూర్యాపేట మండల పరిధిలోని కేసారం,తాళకమ్మం పాహాడు, కాసరబాద్, రాముల తండా, కేటీ అన్నారం,టేకుమాట్ల, రత్నపురం,సోలిపేట, లక్ష్మీ తండా, ఆరెగూడెం గ్రామాలలో ఐకెపీ సెంటర్లను ప్రారంభించి మాట్లాడారు. రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకువచి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడీ బిక్షం, అయా గ్రామ సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నాగయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి అన్నారు. గురువారం తిరుమలగిరి మండలం కన్నా రెడ్డి కుంట తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ శ్రీను నాయక్, వైస్ ఎంపీపీ సుజాత సైదులు ఎంపీటీసీ జుమ్మిలాల్, కార్యదర్శి సరిత, గ్రామస్తులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

•ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్

నవతెలంగాణ- చివ్వేంల

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్ అన్నారు.మండలంలోని సూర్య నాయక్ తండ (సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు, సాగునీరు, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం అందించడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులు తమ కల్లాల వద్దనే ఆరబోసి నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ భూక్య సంజీవ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు, సర్పంచ్ ధారావత్ రాజు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ధరావత్ బాబు నాయక్,ఎమ్మెస్ అధ్యక్షుడు తుమ్మల జయలక్ష్మి, ఏపీఎం రాంబాబు, రమణ, కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ యాక్టివ్ కేసుల గుర్తింపు

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబి యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంప్ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ భారతదేశంలో 2025 నిర్మూలనే లక్ష్యంగా టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి క్షయ రహిత సమాజం కోసం పాటు పడాలని తెలిపారు. మొదటిగా ఎవరైనా టిబి వ్యాధి బారిన పడినట్లైతే వెంటనే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే మందులను వాడి జబ్బును పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా12 మంది అనుమానితుల నుండి తెమడ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాలోతు బిచ్చు నాయక్,నాగరాజు,వెంకటమ్మ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మునగాల

మునగాల గ్రామంలో గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత కిసాన్ సభ ఏఐకేఎస్ 88వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవవరం వెంకటరెడ్డి అవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని



ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ఒప్పు చెప్పాలని చేసిన ప్రయత్నాన్ని రైతాంగ సంఘాలు తిప్పికొట్టాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేవరం శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతులు పాల్గొన్నారు.

కొక్కిరేణిలో....

మండలంలోని కొక్కిరేణి గ్రామంలో గురువారం అఖిల భారత కిసాన్ సభ 88 వ వార్షికో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సై దులు, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు రావులపెంట వెంకన్న, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, జయరాజు, వెంకన్న, శ్రీరాములు, సైదులు, పాల్గొన్నారు.

చిలుకూరు : ఏనాటికైనా అన్యాయాన్ని ఎదిరించేది కమ్యూనిస్టులే అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో అఖిలభారత రైతు సంఘం 88వ వార్షికోత్సవం సందర్భంగా చిలుకూరు మండల రైతు సంఘం అధ్యక్షులు ఎగ్గడి లింగయ్య మొదట పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ రైతు వ్యతిరేక చట్టాలను ప్రోత్సహిస్తున్నారని, అన్ని పార్టీలు ఏకమై బీజేపీని ఇంటికి పంపించాలని లేనియెడల భారతదేశం అదోగతి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు గట్టు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : టీఎస్ యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండలకేంద్రంలో ఆ సంఘం సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఓరుగంటి



అంతయ్య పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఉపాధ్యాయుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేస్తుందన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేము రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, విశ్రాంత ఉపాధ్యాయులు జోగునూరి దేవరాజ్, మండల నాయకులు బీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ : కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్ కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జెండాలు ఎగరవేసే కార్యక్రమంలో భాగంగా యూపీఎస్ నెంబర్ వన్ పాఠశాల ముందు జెండా ఎగరవేసిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొనుగుపాటి వాసుదేవరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, దేవారం మల్లేశ్వరి, పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దొంత గాని సత్యనారాయణ, సోమ గాని కృష్ణ వెంకన్న, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ నర్సరీ కేంద్రాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం

నవతెలంగాణ -అర్వపల్లి

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం మండలంలోని నర్సరీ కేంద్రాల మొక్కల పెంపకం పై మండల ఎంపీడీవో కార్యాలయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ జిల్లా ఏడి రామారావు పాల్గొని మాట్లాడారు.మండలంలోని రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం లో ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న నర్సరీ కేంద్రాలను మొక్కలను సంరక్షించాలన్నార ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి రెడి, పశు వైద్యాధికారి అర్జున్. వివిధ గ్రామల కార్యదర్శులు. టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

నేడు ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ- అర్వపల్లి

నేడు మండలంలోని పరసాయిపల్లి జాజిరెడ్డిగూడెం బొల్లంపల్లి కాసర్లపాడు వేల్పుచర్ల అర్వపల్లి కుంచమర్తి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపిఎం మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి వి.మల్లేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ మండే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ లు పిఎసిఎస్ చైర్మన్ పా ల్గొంటున్నారని అన్నారు. అధికారులు మండల తహసీల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారులు,ఆ గ్రామాల చెందిన సర్పంచుల, ు ఎంపీటీసీలు రైతులు పాల్గొంటున్నారని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతరం కృషి చేస్తుందని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మల్లెపాక దేవయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంఘటిత కార్మిక ప్రమాద బీమా నుండి ఆరు లక్షల 30 వేల రూపాయలు అతి త్వరలో అందిస్తామని హామీ పత్రాన్ని అందజేసి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సహాయంతో నియోజకవర్గంలోని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, పార్టీ నాయకులు సోమేశ్, జలంధర్, యాదగిరి, వీరయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు ఘన సన్మానం

నవతెలంగాణ- తుంగతుర్తి

ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెలలో తుంగతుర్తి మైనార్టీ స్కూల్ ముగ్గురు విద్యార్థులు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను పఠించి పూర్తి చేసిన సందర్భంగా మౌలానా అబ్దుల్ గురువారం వారికి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంజాన్ నెలలో ఖురాన్ చదవడం అనేది చాలా చాలా గొప్ప పుణ్యమని చెప్పారు ఈ కార్యక్రమంలో . ముస్లిం మత పెద్దలు ఎండి నసురుద్దీన్, అబ్దుల్ మజీద్, తుంగతుర్తి మసిదే ఇ నూర్ సదర్ సాబ్ షేక్ ఉస్మాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నజీర్ మరియు తెలంగాణ మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ ఉమా రెడ్డి గారు అరబిక్ టీచర్ షేక్ ఆశిక్ ఇలాహి ఉపాధ్యాయులు జావిద్ సర్, ఫిరోజ్ ఖాన్ సార్,అశ్వక్, ఓ ఎస్ కాజ మొహిద్దీన్ మరియు ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు సీఎం కేసీఆర్ సముచిత గౌరవం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కు ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ సముచిత గౌరవం ఇస్తున్నారని మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య అన్నారు గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జైన మందిరం ఆవరణలో మాట్లాడుతూ ఈ 14న హైదరాబాదులో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అందరూ హాజరుకావాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరిధి సంతోష్ కుమార్ ,వార్డు సభ్యులు జంగా పరశు రాములు, నరేందర్, బాలరాజు, సంపత్ కుమార్ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



దళితుల బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

రాష్ట్రంలో దళితుల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని నాయకులు కందుల రామన్ మండల కేంద్రంలో గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు,దళిత బంధు ఇచ్చిఅట్టడుగునా ఉన్న వారిని అక్కున చేర్చుకుంది అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం హైదరాబాద్ నగరం నడి బొడ్డున ఏర్పాటు చేయడంతో ప్రపంచంలోనే, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి దేశంలో, రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.



ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య కుల, మాత విద్వేషాలు రెచ్చగొడుతుందని డీవైఎఫ్ఐ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రం లో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ అమలు సదస్సుకు, ర్యాలీగా ఆలేరు పట్టణం నుండి గురువారం నుండి తరలి వెళ్లారు. బైక్ ర్యాలీని అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి ఎంఏ ఇక్బాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నీరుగార్చి, మతతత్వ వాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న రాజేష్ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కాసుల నరేష్ , జిల్లా నాయకులు వడ్డెమాలు విప్లవ్, మోరిగాడి మౌర్య ,గాడి పెళ్లి ప్రశాంత్, కందుల నాగరాజు,కంతి విక్రం, సూదగాని నవీన్, నల్ల మాస ఉదయ్, బుగ్గ ప్రవీణ్ ,సూదగాని మల్లేష్, బోడ హనుమంతు, మారుపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిమెంట్ స్తంభాల ఏర్పాటు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మున్సిపాలిటీ పరిధిలో బహదూర్ పేటలో 24 గంటల కోసం విద్యుత్ సిమెంటు కరెంటు స్తంభాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు జంగాల కాలనీ నుండి దుర్గమ్మ గుడి వరకు గురువారం వేయించారు . ఈ సందర్భంగా రాయపురం నరసింహులు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ సునీత కి, ముమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, కుక్ల శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది దొంతుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్‌పీఏ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

టీపీఆర్‌పీఏ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం ఉప కోశాధికారి కార్యాలయం సీనియర్ అకౌంటెంట్ ఎండి ఖదీర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు మాట్లాడుతూ ఈ నెల తేదీ 15 ఏప్రిల్ 23 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం యందు జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పెన్షనర్లకు పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పి. రాజయ్య, వి .ఆనందం, కే. సత్తయ్య ,జి లక్ష్మీనారాయణ, జి .జగన్మోహన్, సర్వేశ్వర్ , కృష్ణ, సత్యనారాయణ ,యాదగిరి ,కే. జంపయ్య బి.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వెంటనే కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-గుండాల

గుండాల మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభికపోవడంతో రైతులు విధిలేని పరిస్థితుల్లో ధాన్యాన్ని క్వింటాలుకు రూ:1600లకు దళారులకు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఆకాల వడగండ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు మరింత నష్టపోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,అంజయ్య,యండి ఖలీల్,బత్తిని భిక్షం పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ- రామన్నపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే భారీ బైక్ ర్యాలీలో అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జయంతి ఉత్సవ కమిటీ మండల కన్వీనర్ నాగటి ఉపేందర్, కో- కన్వీనర్ సుక్క శ్రవణ్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని రామన్నపేట రహదారి బంగ్లాలో ఉత్సవ కమిటీ సభ్యుల, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోనీ నిర్నేముల రోడ్డులోని మల్లికార్జున రైస్ మిల్లు నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై మల్లికార్జున ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందన్నారు. సంజీవయ్య నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సభ జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మండల ప్రధాన బాధ్యులు కక్కిరేణిబి విజయ్, నోముల అశోక్, గాదె నరేందర్, వేముల సైదులు, నోముల చిరంజీవి, నకిరేకంటి నరసింహ, బల్గూరి అంజయ్య, పెరుమాండ్ల నవీన్, నోముల యాదగిరి, విష్ణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి ఆదరణ : ఎంపీపీ

నవతెలంగాణ-తుర్కపల్లి

కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలలో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు.తుర్కపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్ తో కలిసి ప్రారంభిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని



ప్రజాలల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ మంగత్త నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ శెట్టి నరసింహులు, డాక్టర్ ప్రశాంత్, వైద్య కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వి రాజయ్య, ఏఎన్ఎం పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫైలేరియా సర్వే

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం రాత్రి ప్రత్యేకమైన ఫైలేరియా సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ రాజయ్య మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు ఫైలేరియా క్రిమి రాత్రివేళల్లోమాత్రమే బయటపడుతుంది కాబట్టి తప్పనిసరిగా రాత్రుల్లోనే రక్తపరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సునీల్ కుమార్ , సోమకృష్ణయ్య, ప్రవీణ్ కుమార్ ,రమణ రెడ్డి, ఎల్ టి శ్రీకాంత్ ,ఆశా వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల, తదితరులు పాల్గొన్నారు.

ఊరురా అభివృద్ధి గడపగడపకు సంక్షేమ పథకాలు

- ఒక్క కేసీఆర్ తోనే దేశ అభివృద్ధి సాధ్యం
- పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో జోష్ నింపిన ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ , బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి , జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము ఆవరణలో నిర్వహించిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు అతిథులకు డప్పు చప్పుల్లు , కోలాటాలుతో , బోనాలతో , బాణాసంచ కాలుస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది ఏళ్ల క్రితం తెలంగాణ పల్లెలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు ఎలా ఉన్నాయో మన కళ్ళ ముందు కనిపిస్తుందన్నారు. నడి




ఎండ కాలంలో కాలువలలో నిండుగా నీళ్లు ఎప్పుడన్నా పోయినయా. ఇంటింటికి నల్లా నీళ్లు వచ్చినయా ప్రజలు ఆలోచించాలని కోరారు. మూడు ఏళ్లలోనే కాళేశ్వరం పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.. కేంద్రంలోని బీజేపీ పార్టీ చేస్తున్న నీతిమాలిన రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదెండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రానికీ మరో సారి కెసిఆర్ నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం టోల్గేట్ చార్జీలు , కరెంట్ చార్జీలు అతిగా పెంచడం దారుణమన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సమక్షమంలో కొంత మంది చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామలలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు , సీసీరోడ్లు, సెంట్రల్ లైటింగ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు , మండల ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్ , మండల రైతు సమన్వయ సమితి సభ్యులు కంచి మల్లయ్య ,చందుపట్ల బ్యాంకు మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ నల్లమాసు రమేష్ గౌడ్, కటిక జంగయ్య యాదవ్, అబ్బా గాని వెంకటేష్ గౌడ్ , చందుపట్ల సర్పంచ్ చిన్నం పాండు , ఎంపీటీసీలు బొక్క కొండల్ రెడ్డి, కంచి లలిత మల్లయ్య రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, ర్యాకల శ్రీనివాస్, గౌరారం నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు , ఉపసర్పంచులు , ఎంపీటీసీలు , గ్రామ శాఖ అధ్యక్షులు , కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేశాం

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. గురువారం కలెక్టరేటు మీటింగ్ హాలులో ఆయన మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లతో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రేపు 14న హైదరాబాదులో నిర్వహించే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజక వర్గాల వారిగా ప్రజలను తీసుకువెళ్లేందుకు చేపట్టిన పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజక వర్గానికి 300 మంది ప్రజలు చొప్పున 6 బస్సులతో, మొత్తం 600 మందిని 12 బస్సుల్లో తీసుకెళ్లడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి బస్సులోనూ 50 మంది ప్రజలతో పాటు ఒక పోలీసు, ఇద్దరు లైజనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఐడి కార్డు ఇవ్వడం జరిగిందని, వారి సెల్ ఫోన్ నెంబర్లు లైజనింగ్ అధికారుల వద్ద ఉంటాయని, ప్రతి బస్సులో మంచి నీటి బాటిల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ప్రయిమరీ మెడికల్ కిట్ ఉంటాయని



తెలిపారు. సమయ పాలన పాటించాలని, రేపు ఉదయం దాదాపు 7 గంటల నుండి మండల కేంద్రం నుండి ప్రజలను తీసుకుని బస్సులు బయలుదేరతాయని, వారికి టిఫిన్, లంచ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు మనకు కేటాయించిన రూట్ మ్యాప్ ద్వారా నెక్లెస్ రోడ్ జల విహార్ వద్ద పార్కింగ్ స్థలం వద్దకు చేరుకోవాల్సి వుంటుందని తెలిపారు. సభ పూర్తయ్యే వరకు కూడా ఏ ఒక్కరు కూడా ప్రాంగణం వీడకుండా చూడాలని, మళ్లీ వారంతా తిరిగి చేరుకునేంత వరకు కూడా లైజనింగ్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఎస్.సి. కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ఎన్‌పీఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఉపేందర్ గురువారంఆ సంఘం ఆధ్వర్యంలో పోచంపల్లి పురపాలక కేంద్రంలో టై డై ఫంక్షన్ హాల్ లో సిటీ ఉచిత బస్ పాసుల పంపిణీ సమావేశానికి అందే శేఖర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో టై డైఅసోసియేషన్ అధ్యక్షులు తడక రమేష్ , ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ రూ.10వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్‌పాస్ ఇన్‌చార్జి వెంకటేశం,



బస్ భవన్ నుండి రవీందర్, లక్ష్మి నారాయణ మరియు మహిళ జిల్లా కన్వీనర్ కొత్త లలిత, మున్సిపాలిటీ అధ్యక్షులు దేవరాయ బిక్షపతి , కార్యదర్శి భరత్ లవ కుమార్, మధు మున్సిపాలిటీ కోశాధికారి ఆడపుసిద్దులు, మండల ఉపాధ్యక్షురాలు దోర్నాల పారిజాత ,తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 17వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని సమస్యలు అంచెలంచెలుగా పరిష్కరించి, అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, నాయకులు చింతల ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దేప రాజు, కాసుల లక్ష్మణ్‌గౌడ్, వెల్తూరి జంగయ్య, వేముల నర్సింహా, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఆర్పిఆర్పి పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఎస్ఐ ఎండి ఇంద్రిస్ అలీ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని కోరారు. కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చు అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు వాడవద్దని కోరారు. ప్రతి విద్యార్థి శ్రమ శ్రేయస్సు కొరకు పాటుపడాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు అధ్యాపకులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఆర్ పి పాఠశాల ప్రిన్సిపల్ శీలం సునీత అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



భారతదేశ చరిత్రలో డా. బీఆర్ అంబేద్కర్‌ది చెరగని ముద్ర

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ది భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు దళిత, గిరిజన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలు, మహిళలు ఈ హక్కులను పొందుతున్నాము. అంబేద్కర్ ఆశయ సాధనలను ఆచరణలో పెట్టిన ఏకైక నాయకుడు ఈ దేశంలో కేసీఆర్ మాత్రమే అని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ ప్రపంచం గర్వించదగ్గ విషయమన్నారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం కేవలం కేసీఆర్ కే సాధ్యమయిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు అంజయ్యకు పితృవియోగం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం చీమల కొండూరు మాజీ సర్పంచ్ , సీపీఐ(ఎం)మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య తండ్రి పల్లెర్ల నరసయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం మరణించారు. శుక్రవారం మధ్యాహ్నం 12:00 అంత్యక్రియలు చీమల కొండూరులో జరుగనున్నాయి.

ఎమ్మెల్యేపై అనవసర విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను అనవసర విమర్శలు మానుకోవాలని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని కొల్లూరు కెసిఆర్ ఫంక్షన్ హాల్‌లో వారు మాట్లాడుతూ ఆత్మకూరులో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఒక లబ్ధిదారుని కళ్యాణ లక్ష్మి విషయం ప్రస్తావించగా తొందర్లోనే కల్యాణ లక్ష్మి అందుతుంది ,ఆ విషయం అడగాల్సిన సందర్భం ఇది కాదు అని సమాధానం ఎమ్మెల్యే ఇవ్వడంతో ఈ విషయంపై కొందరు వ్యక్తులు వేరే కోణంలో మాట్లాడడం సరికాదని సూచించారు. ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని విమర్శిస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ ,పాల సంఘ డైరెక్టర్ దార సురేష్ ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మధు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు శిథిలం.. పట్టుతప్పితే ప్రమాదం

నవతెలంగాణ -బొమ్మలరామారం

నిత్యం పదుల సంఖ్యలో రాక పోకలు సాగించే వాహనాలతో రద్దీగా ఉండే రహదారి శిథిలమైంది. దారంతో గుంతులుగా మారి రాకపోకులకు ప్రమాదకరంగా మారింది. మండలంలోని చీకటిమామిడి నుండి మర్యాల గ్రామం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఇక్కడ నుండి భారీ వాహనాలు పోవడంతో రోడ్డు పాడయింది. ఈ మార్గం మీదనే నిత్యం భారీ వాహనాలు రాకపోకలు



సాగుతుంటాయి.ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారు.రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకొని ఈ దారి వెంట నడుస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

వేసవికాలంలో ప్రయాణికుల, బాటసారుల దాహాన్ని తీర్చే అందుకోసం మండల కేంద్రంలో మనోయోగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ కాప్ కేర్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డితో కలిసిసర్పంచ్ నగేష్ ప్రారంభించారు. కార్యక్రమంలోఏ ఎస్ ఐ తస్నీరు సైదులు, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బల ఇంద్రారెడ్డి, శివాజీ యూవ జనమండలిఅధ్యక్షులుకోరే మల్లేశం ఫ్యూచర్ క్రాప్ కేర్ సెంటర్ సిబ్బంది నరేష్, శివకుమార్ నాయకులు మజ్జిగ నరేష్, యాస గోవర్ధన్ రెడ్డి రాగటి మచ్చగిరి ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- ఆత్మకూర్‌ఎం

యాసింగి ధాన్యంనీ రైతులు విక్రయించేందుకు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోనితుక్కాపురం గ్రామంలో కల్లాలలో పోసుకున్న వరి ధాన్యాన్ని ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయక పోవడంతో రైతులు ధాన్యాన్ని తక్కువధరకుప్రైవేటువ్యాపారాలకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం, ఏపూరి బుగ్గ రాములు, ఎస్ మల్లేశం, ఎం పరుశురాముడు, ఎం మల్లేశం, అచ్చాలు, పి భారతమ్మ, టి వీరారెడ్డి, సుగుణమ్మ, నాగమ్మ, మల్లెల నవీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలను చైతన్య పరిచిన విధానాన్ని, చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నల్లగొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్వి. యాదవ్ తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లోని కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్‌లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం టీడీపీ ఎంతగానో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బొంత రమేష్, పాలడుగు నాగరాజు, గోగుల నాగరాజు, ఏంకేఐ సిద్ధిక్, వీర్ల పరమేష్, కంచనపల్లి క్రాంతి, జనార్ధన్‌రెడ్డి, ఒర్సు అనూష, అనిత, మమత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దేవరకొండ

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎంకేఆర్ డిగ్రీ కళశాలలో గురువారం తెల్లవారుజామున జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నడి కూడ మండలం రత్నవరం గ్రామానికి చెందిన ఆతుకూరి శివ కనకదుర్గయ్య(53) పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో గత 30 సంవత్సరాల నుండి నైట్ వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున కళాశాలకు వెళ్ళాడు. కళాశాల ఆవరణలో ఇనుపరాడుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు, కళాశాల యాజమాన్యంకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు మృతి చెందాడు. రెండవ కుమారుడు మిర్యాలగూడలో ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు, భార్య, పెద్ద కుమారుడు, కుమార్తె కలిసి దేవరకొండ పట్టణంలో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాలతోనే దుర్గయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతురాలి భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటయ్య తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-పెద్దవూర

వైస్సార్ తెలంగాణా పార్టీ ఆధ్వర్యంలో టీ- సేవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్‌కు వైఎస్ఆర్టిపి జిల్లా అధ్యక్షులు ఇంజం నర్సిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని నాగార్జున సాగర్ వైఎస్ఆర్ టీపీ నియోజకవర్గ అధ్యక్షులు స్వామి నాయక్ తెలిపారు. మండల కేంద్రలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం అమరవీరుల స్థూపం దగ్గర నివాళులు అర్పించామన్నారు. టి-సేవ్ లోగో ఆవిష్కరణ, ధర్నా కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ నియోజకవర్గ ఇంఛార్జీ కోరే గోవర్ధన్, మునుగోడు నియోజకవర్గం ఇంఛార్జీ వనమాల ప్రవీణ్ కుమార్, నకిరేకల్ నియోజకవర్గం ఇంఛార్జీ కొమ్ము శోభ, పోకల అశోక్‌కుమార్, దేవరకొండ నియోజకవర్గం ఇంఛార్జీ జర్పుల కళ్యాణ్ నాయక్, తదిలరులు పాల్గొన్నారు.

కొండేటి ఆధ్వర్యంలో నిరసన దీక్ష విజయవంతం

నవతెలంగాణ-నకిరేకల్



రాహుల్ గాంధీకి పార్లమెంట్ లో సభ్యత్వం రద్దుకు నిరసనగా, బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నకికేకల్ ప్రధాన చౌరస్తాలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరసన దీక్ష విజయవంతంగా ముగిసింది. ఈ దీక్షకు ముఖ్యఅథితులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, కేతేపల్లి మాజీ జడ్పీటీసీ జఠంగి వెంకట నర్సయ్య, యాస కర్ణాకర్ రెడ్డి, రాచకొండ లింగయ్య, సామా రవిందర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లతీఫ్, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ అధ్యక్షుడు జమీరుద్దీన్, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, బొంబాయ్ శ్రీను, ఆవుల వేణు, కొండ అంజమ్మ, సరిగు జోతి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నల్లగొండ : నాగం ఫౌండేషన్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమని జిల్లా బీజేపీ ఇన్‌చార్జి ప్రదీప్‌కుమార్ అన్నారు. నాగం ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణ మొబైల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సోంబాబు, డాక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, డాక్టర్ సందీప్‌గౌడ్, డాక్టర్ స్వప్న, మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు కుకుడాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కోశాధికారి ఏ. భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి గుత్తా వర్గం డుమ్మా

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని, అభివృద్ధిని, క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని, నాయకుల, కార్యకర్తల, మధ్య ఆత్మీయ అనుబంధాన్ని, ఐక్యతను, బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల సమావేశాలను ఏర్పాటు చేస్తుంది. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్,శ ాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిల వర్గ పోరు ముదురుతుంది. గురువారం దేవరకొండ మండలం పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి గుత్తా సుఖేందర్‌రెడ్డి వర్గం డుమ్మా కొట్టింది. సమ్మే సమ్మేళనానికి హాజరుకాకుండా గుత్తా వర్గం యాదగిరిగుట్టకు వెళ్ళింది. గుత్తా సుఖేందర్‌రెడ్డి వర్గానికి చెందిన దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ,ఎంపీపీ నల్ల గాసు జాన్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రస్తుతం5 వ వార్డు కౌన్సిలర్ వర్త్య దేవేందర్ నాయక్, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్యలతోపాటు మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు గురువారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి రాకుండా యాదగిరిగుట్టకు వెళ్లారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆశీస్సులతో దేవేందర్ నాయక్ దేవరకొండ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రవీంద్ర కుమార్‌ను కాదని దేవేందర్‌కు టికెట్ ఇచ్చే పరిస్థితి లేదని రవీంద్ర కుమార్ వర్గం ప్రచారం చేస్తుంది. నియోజకవర్గంలో రవీంద్ర కుమార్‌కు బలమైన కేడర్ ఉన్నప్పటికీ, సుఖేందర్‌రెడ్డి దేవేందర్‌కు టికెట్ ఇప్పించే పరిస్థితుల్లో లేడు అనేది కూడా ప్రచారం జరుగుతుంది. ఎన్నికల సమయానికి పార్టీ అధిష్టానం రవీంద్రకుమార్ గెలుపుకు సహకరించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డికి సూచించక తప్పదు, ఎందుకంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారునికి నల్లగొండ ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఎమ్మెల్యే రవీంద్ర కుమారుకు సుఖేందర్‌రెడ్డి అవసరం, సుఖేందర్ రెడ్డి కుమారుని గెలుపు కోసం రవీంద్ర కుమార్ సహకారం అవసరం ఉంటుందని బీఆర్ఎస్‌లో చర్చలు జరుగుతున్నాయి. కానీ మొదటినుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి అనుచరులుగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్ల గా సు జాన్ యాదవ్, వడ్త్యా దేవేందర్ నాయక్, లు ఉన్నారు .గత ఐదారు నెలల నుండి వీరు ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గత 15 రోజుల క్రితం నియోజకవర్గంలోని 60 మంది ముఖ్యనాయకులతో కలిసి విహారయాత్ర కూడా వెళ్లి వచ్చారు. గురువారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి వీరంతా హాజరు కాకపోవడంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే, గుత్తా, వర్గాలుగా చీలిపోయి నట్లయింది. గుత్తా వర్గం సమావేశానికి రాకున్నప్పటికీ 2000 మందికి పైన హాజరయ్యారు. ఎమ్మెల్యే వర్గం సంతోషంలో పడ్డారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసుఫ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వ ఆవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసుఫ్ పిలుపునిచ్చారు. జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని మగ్దుంభవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముకాసే విధంగా మార్చడం విచారకరమని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులు పూర్తిగా హరించి వేస్తూ పనిగంటలు పెంచుతున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో కాలం చెల్లిన కనీస వేతన చట్టాలు తక్షణమే సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అదే విధానం కొనసాగించడం విచారకరమన్నారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక ఉద్యమం బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్నదరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు, స్కీం వర్కర్ల వేతనాలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్.రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కేఎస్.రెడ్డి, సహాయ కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు, బరిగల వెంకటేష్, దొనకొండ వెంకటేశ్వర్లు,బంటు రాజేశ్వరి, రాజు,వి లెనిన్, అమీర్, నర్సింహ, నీల వెంకటయ్య, మల్లయ్య, లచ్చయ్య, నరేందర్, యాదయ్య, లక్ష్మయ్య,శివయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీకి విధేయుడనై పని చేస్తా

బీఆర్ఎస్ నాయకులు అండేకార్ వెంకటేష్

నవతెలంగాణ -చింతపల్లి

పార్టీకి విధేయుడ నై పని చేస్తానని బీఆర్ఎస్ నాయకులు అండేకార్ వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి ఒక సైనికుల్లాగా పని చేస్తానన్నారు. బీజేపీకి రాజీనామా చేసి అనంతరం బీఆర్ఎస్ పార్టీలో దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తన రాజకీయ గురువు అయిన కంకణాల వెంకరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌కు , రాష్ట్ర నాయకులు కంకణాల వెంకరెడ్డికి, బీఆర్ఎస్ కార్యకర్తలు , మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గాదరి గిరిబాబు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు విషయం తెలుసుకొని తను అందుబాటులో లేకపోవడంతో తన తండ్రి రామలింగారావు, అనుచరులతో బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల శ్రీను, వార్డు సభ్యులు పెరుమాల నాగయ్య, ఎస్ఎంసి చైర్మెన్ గుణగంటి సురేష్, నాయకులు బుల్లెద్దు లక్ష్మయ్య, సంధినేని కిషన్‌రావు, బాచుపల్లి వెంకట్రావు, కళ్యాణ్, ఈదయ్య, షేక్ మునీర్, చినుముల శ్రీను, బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్, పి వైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో పీవైఎల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు చైర్మెన్ తొలగించాలని, ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, జిల్లా నాయకులు చెరుకు సైదులు, బుడిగ శ్రీనివాస్, బొడ్డు సతీష్, మామి రోజు వెంకన్న, బండారు వెంకన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల,వి ఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని శుక్ర వారం 14వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10.00 గంటలకు భువనగిరి పట్టణం అంబేద్కర్ చౌరస్తా లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతున్నవని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, దళిత సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు జయంతి వేడుకలలో పాల్గొనవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలి

● టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్

నవ తెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలని టీజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గాంధీ పార్క్ లో పేపర్ల లీకేజీ వ్యతిరేక పోరాట వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సు లో ఆయన మాట్లాడారు. చైర్మెన్, కార్యదర్శి, బోర్డు సభ్యులను పదవుల నుండి వెంటనే తొలిగించాలని కోరారు.ఈ నెల18న హైదరబాదులోని ధర్నా చౌక్ దగ్గర జరిగే నిరుద్యోగుల గోస – అఖిలపక్షాల భరోసా – నిరసన దీక్ష కు నిరుద్యోగులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.నారబొయిన కిరణ్ కుమార్, బారి అశోక్, బొమ్మగాని వినయ్, సింహాద్రి,. మహేందర్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య , లంబాడీ హక్కుల సమితి నాగినాయక్, సీపీ ఐ యం ఎల్ బుద్ధా సత్యనారాయణ, ప్రజపందా రామోజీ, న్యూడెమోక్రసీ గంటా నాగయ్య, బొడ్డు శంకర్, కంబాలపల్లి శ్రీనివాస్, నారేబోయిన వెంకట్ యాదవ్, తగుళ్ళ జనార్ధన్, కోల కర్నాకర్, నక్క సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూరు ఎస్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏపూర్ ప్రధాన కార్యాలయం ఆత్మకూరుఎస్ సంఘ పరిధిలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆత్మకూర్ ఎస్, నెమ్మికల్ ,రామోజీ తండా , రామన్నగూడెం కేంద్రాలను సంఘ చైర్మెన్ శ్రీ కొణతం సత్యనారాయణ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి తహశీల్దార్ పుష్ప మార్కెట్ వైస్ చైర్మెన్ ముద్దం కృష్ణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ బొల్లె జానయ్య , ఏఓ దివ్య , ఏఈఓలు, నెమ్మికల్ సర్పంచ్ గంపల దావీదు ఆత్మకూరు సర్పంచి తంగెళ్ళ వీరారెడ్డి , రామోజీ తండా సర్పంచ్ గుగులోతు పార్వతి ,రామన్నగుడెం సర్పంచ్ గంధం అనసుర్య మల్లా రెడ్డి , కాశీగుడెం సర్పంచ్ బదావత్ దర్జీ , ఎంపీటిసీ నారగని యల్లమ్మ కన్నయ్య ,సింగిల్ విండో డైరెక్టర్స్ మిర్యాల వనజ, దేశోజు భద్రా చారి, నాయకులు బానోత్ జెత్య నాయక్ గారు ,భదావత్ వెంకన్న, కసగాని బ్రహ్మం గౌడ్, సోమిరెడ్డి వెంకట్ రెడ్డి గొట్టిముక్కల రంగా రెడ్డి అసిస్టెంట్ రిజిష్టర్ అశోక్ సీఈఓ పట్నం లక్ష్మా రెడ్డి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాణంగా పనులు ప్రారంభం

నవతెలంగాణ -నూతనకల్

మండల కేంద్రంలో తెలంగాణ క్రీడ ప్రాణంగా పనులను సర్పంచి తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. క్రీడ మైదానాన్ని జెసిపి సాయంతో కంపచెట్లను తొలగించారు. అనేక రకాల క్రీడల ఆడుకునే విధంగా ప్రదేశాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు క్రీడా ప్రాణంగాన్ని క్రీడాకారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని గంగసానిపల్లి గ్రామానికి చెందిన పలువురు టి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న టి ఆర్ ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.త్వరలో భారీ ఎత్తున వివిధ పార్టీల కాంగ్రెస్ లో చేరికలు ఉంటాయన్నారు.చేరిన వారిలో బానూరి వెంకటేష్, రెడ్డబోయిన మల్లేష్,బంటు స్వామి, బోయిని సత్యనారాయణ, ఇటుకల వెంకటేష్,గంగాదేవి జాఫర్ ఉన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నగేష్,పగడాల ఆనంద్, కృష్ణ,గంగాదేవి ఆంజనేయులు, సత్యనారాయణ,రెడ్డబోయిన నర్సింహ,స్వామి,సాయి లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎన్నిక



నవతెలంగాణ-నాంపల్లి

దేవరకొండ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కోరే శ్రీనివాస్ ను ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగింది. కోరే శ్రీనివాస్ 2017 లో సంవత్సరం ఉస్మానియా యూనివర్శిటీలో న్యాయవాద పట్టాను స్వీకరించి అప్పటి నుండి అడ్వకేట్ వృత్తిలో రాణిస్తూ ప్రస్తుతం దేవరకొండ కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన తన ఎన్నికకు సహకరించిన ఎన్నికల బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లిగ్రామానికి చెందిన అనంతుల రాములమ్మ (60) వృద్ధురాలు తాను గొల్లపల్లి ఊరు నుండి కురుమేడు గేటుకు నడిచి వస్తుంది. ఉదయం 10.00 గంటల సమయంలో జనం తిరుగులాడుతుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి మార్గమధ్యంలో వృద్ధులాలైన అనంతుల రాములమ్మ మెడలో నుండి పుస్తెలతాడు, బంగారపు గుండ్లు ఒకరు మెడలు పట్టి, మంచి మరొక వ్యక్తి మెడల నుండి తాడు లాగాడని బాధితురాలు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ చుట్టుపక్కల ప్రదేశాల్లో సీసీ ఫుటేజీ చూసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత అన్నారు. గురువారం తుంగతుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ సరిత , నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద బసక మాధవి, పిఎసిఎస్ డైరెక్టర్ అలుగుబెల్లి సంజీవరెడ్డి , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెర్కుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

కేతేపల్లి మండలం చెర్కుపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ చిన్నబోస్క ప్రసాద్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మెన్ గార్లపాటి సుధీర్‌రెడ్డి, కేతేపల్లి వైస్ ఎంపీపీ మాధవి, గ్రామ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మహిళా సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత కార్మిక సంఘాల సమాఖ్య అఖిల భారత 7వ,మహాసభలు ఈ నెల 16,17,18 తేదీలలో ఆంధ్రప్రదేశ్ తిరుపతి లో జరగనున్నాయని,మొదటి రోజు ఈ నెల 16 భారీ ఎత్తున కార్మిక ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని, విజయవంతం చేయాలని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ఉపాధ్యక్షులు మాటూరి లాలయ్య,కోశాధికారి కొంగరి సాయిరాం,నాయిని మైసయ్య, తోకల నర్సింహులు,తమ్మడి రమేష్, కాకళ్ల కనకయ్య,రంగ కనకయ్య, దోమల సిద్దులు, ఊరడి రామ చంద్రు,ఓరుగంటి మైసయ్య, కుర్రి సత్యనారాయణ, కె.మల్లేశ్, ఆలేటి వెంకటేష్, కుండే కుమార్,బొడ్డు చంద్, ములుగోజు నర్సింహా చారి,మైల నాగరాజు, భూసోళ్ళ కృష్ణ,నాగేష్,ఎస్. అంజయ్య, ఇప్ప బిక్ష పతి,ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నికను కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా అనుకున్నట్లు తెలిపారు . గ్రామ శాఖ అధ్యక్షులుగా మచ్చ పాండు, ఉపాధ్యక్షులుగా కడారి చందు, ప్రధాన కార్యదర్శిగా ఉడుత కార్తీక్, కార్యదర్శిగా మోత్కుపల్లి యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ నాయకులు చిక్కుల వెంకటేశం, గడ్డమీది వీరస్వామి, ఎల్లంల జంగయ్య యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్, విటల్ వెంకటేశం, వల్లందాసు ఆదినారాయణ, గ్రామ శాఖ మండల నాయకులు మచ్చా నర్సింహ ఉడుత నరసింహ మచ్చ నవీన్ మచ్చ శ్రీశైలం చిక్కుల పాండు చిక్కుల స్వామి నరాల రమేష్ రాసాల రాజు చుక్క ప్రకాష్ లు పాల్గొన్నారు.

సీపీఆర్ పై అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్డియో పల్మొనరి రెస్పిటేషన్ (సీపీఆర్) విధానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి అన్నారు. గురువారం మిర్యాలగూడ ఐఎంఏ భవనంలో సీపీఆర్ పద్ధతి పై వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు అవగాహన కల్పించి మాట్లాడారు. మారుతున్న ఆహారపు అలవాట్లు తగ్గిన శారీరక శ్రమ వల్ల వయసు తో సంబంధం లేకుండా గుండె పోటుకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా గుండెకొట్టుకునేలా చేసి నట్లయితే కొంత మేరకు బాధితులను రక్షించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకట గిరి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర సాగర్, ఎంఈఓ బాలాజీ నాయక్, టీఎంసీ బక్కయ్య, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసి గాయపర్చిన వ్యక్తికి శిక్ష

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళపై కత్తితో దాడి చేసి గాయపర్చాడన్న ఆరోపణ రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ మిర్యాలగూడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సిహెచ్ఓ.ఆశాలత గురువారం తీర్పునిచ్చారు. దామరచర్ల మండల కేంద్రంలో చంద్రగిరి రాములమ్మ భర్త చనిపోవడంతో పిల్లలతో ఒంటరిగా నివసిస్తుంది. తనకు సహకరించడం లేదని కక్షతో గుంటూరు జిల్లా దాచేపల్లి కి చెందిన పగిడిపల్లి శ్రీనివాసరావు మార్చి 18, 2016న రాత్రి 9గంటలకు కత్తితో దాడి చేసి గాయపర్చాడు, చంపేందుకు యత్నించగా ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రాఘవులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లింగంపల్లి శ్రీనివాసు వాదించగా కోర్టు పిసి యూనిస్, లియోన్ ఆఫీసర్ సి.సైదులు సహకరించారు.

రైళ్ల స్టాప్ ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రబాద్ జనరల్ మేనేజర్ కలిసి నల్లగొండ, మిర్యాలగూడ రైల్వే స్టేషన్లల్లో నారాయణాద్రి, విశాఖ,చెన్నై,నర్సాపూర్, డెల్టా ఎక్స్ ప్రెస్ రైళ్లకు స్టాప్ కల్పించాలని బీజేపీ ప్రతినిధి బృందం జిల్లా అధ్యక్షులు కంకణాలు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాధినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, నిమ్మల రాజ శేఖర్‌రెడ్డి, ఎడ్ల రమేష్ కుమార్, ఇతారాజు సిద్దు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-దేవరకొండ

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పడమటిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు తరహా పథకం తెలంగాణ మినహా ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ పర్వతాలు, ఎంపీడీవో శర్మ, పల్లా శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు కళ్ళల్లో ఆనందమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

రైతు కళ్ళల్లో ఆనందమే కేసీఆర్ లక్ష్యమని సర్పంచ్ సాజి బిక్షనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజు అన్నారు. గురువారం మండలంలోని మేగ్య తండా గ్రామపంచాయతీలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాజీ ఏబిఐఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షనాయక్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ,మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, తిరుమలగిరి గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, డి. బుజ్జి, కె .సర్వం, ఎ .బాలు, ఎ .రవి, ఎ. బాలు ,శ్రీను, ఎం. కోటి నాయక్ కె.బాలుతదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీరామదాసు రమణ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ పద్మ కోశాధికారి మొగులమ్మ. ఏఓ జానకి రాములు ఏపీఎం లక్ష్మీనారాయణ. విజయ్ కుమార్. తంగమణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోటరు పెట్టటానికి వెళ్లి-బావిలో శవమైన వ్యక్తి

నవతెలంగాణ-పెద్దవూర

తన వ్యవసాయ పొలంలో మోటరు పెట్టడానికి వెళ్లి బావిలో శవమై కనిపించిన సంఘటన పెద్దవూర మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పరమేష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తలూరు గ్రామానికి చెందిన రావులపాటి వెంకటయ్య (50) ఈ నెల 12 వతేదీన ఉదయ తన యొక్క వ్యవసాయ భూమిలోని బావి మోటార్ పెట్టడానికి వెళ్లి రాత్రికుడా తిరిగి ఇంటికి రాలేదు.గురువారం ఉదయం అతని కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా వెంకటయ్య శవం బావి నీటిలో పడి వుంది.అయితే వెంకటయ్య మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన కొంత మందిపై వ్యక్తుల పై పలు అనుమానాలు ఉన్నాయని, మృతుని కుమారుడు రావులపాటి నాగరాజు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు.అతను ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నాగార్జున సాగర్ కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

స్థానిక ఎన్జీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, బిపి మండల్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన శ్యామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అలుమ్ని హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అంబేద్కర్ నవభారత నిర్మాత అని, రాజ్యాంగ రూపశిల్పి, విద్యావేత్త అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. విద్యార్థులందరూ తమ స్వీయ క్రమశిక్షణతో, అంకుటిత దీక్షతో, నిరంతర విద్యా పఠనం ద్వారా అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో నడవాలని పేర్కొన్నారు. మరొక అతిధి వనం కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ విద్యతోపాటు వృత్తి విద్యా ద్వారా అంశాలను నేర్చుకొని అంబేద్కర్, బీపీ మండల్ ల స్ఫూర్తి తో సేవా భావమును అలవర్చుకోవాలని సూచించారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శీల యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సయ్యద్ మునీర్, అధ్యాపకులు యాదగిరి రెడ్డి, కృష్ణ కౌండిన్య, డాక్టర్ సీతారాం రాథోడ్, కే ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ నారాయణరావు, ఏం వెంకట్ రెడ్డి, డాక్టర్ బాలస్వామి, నాగుల వేణు, డాక్టర్ ఎన్ దీపిక, భాగ్యలక్ష్మి, శివరాణి, లైబ్రేరియన్ డాక్టర్ ఏ దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, ఏ మల్లేశం, సిహెచ్ సుధాకర్, ఎస్ వెంకటయ్య, ఎన్ వేణు, హరికృష్ణ, స్రవంతి తిరుమలేష్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.